క్లుప్తంగా

రాజా వారసుడిని కలిసిన ప్రముఖులు



వెంకటగిరి(సైదాపురం) : వెంకటగిరి పట్టణం లోని నేదురుమల్లి బంగ్లాల్లో గురువారం రాజా వారసులైన సర్వజ్ఞకుమార యాచేంద్రను ఆత్మ కూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కలిశారు.

వైఎస్సార్ సీపీలో మహిళలకు ప్రాధాన్యత



వెంకటగిరి(సైదాపురం): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి రావి దేవికా చౌదరి తెలిపారు. ఆమె గురువారం నేదురుమల్లి బంగ్లాలో విలేకరులతో మాట్లాడారు. తనకు రాష్ట్ర స్థాయి పదవి వచ్చేందుకు కృషి చేసిన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 25 ఏళ్లపాటు టీడీపీలో పనిచేసినా తమ కుటుంబానికి ఎలాంటి గుర్తింపు రాలేదన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించుకుందామని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కరించాలని వినతి

గూడూరు రూరల్ : సమస్యలు పరిష్కరించాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కోరారు. వారు గురువారం ఏపీ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కె.వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. డిసెంబరు 18న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, జనవరి 5న ఛలో విజయవాడ కార్యక్రమాలు ఉన్నందున ఆ రెండు రోజులు విధులకు హాజరుకాలేమని తెలిపారు.

రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు

ఓజిలి: మండలంలోని మానమాల గ్రామంలో రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇటీవల గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధులను వెచ్చించి ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మిస్తున్నారు. పనులను గురువారం పంచాయతీరాజ్ డీఈ రమణయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుమశెడ్డి పరిశీలించారు.

జేసీబీ స్వాధీనం

సైదాపురం: తోచాం అటవీ ప్రాంతంలో తెల్ల రాయిని అక్రమంగా తవ్వుతున్న జేసీబీని స్వాధీనం చేసుకున్నట్టు నెల్లూరు రేంజర్ మాల్యాద్రి తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ ముందుగా అందిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టామన్నారు. తెల్లరాయిని తవ్వుతున్న జేసీబీని స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. అటవీ ప్రాంతంలో ఖనిజాన్ని అక్రమంగా తవ్వి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డయల్ యువర్ డీఎంకు విశేష స్పందన

రాపూరు: రాపూరు ఆర్టీసీ డిపోలో గురువారం నిర్వహించిన డయల్ యువర్ డీఎంకు విశేష స్పందన లభించిందని మేనేజర్ అనీల్‌కుమార్ తెలిపారు. పలువురు తమ సమస్యలను తెలిపారని, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. రాపూరు నుంచి చెన్నైకి బస్సు నడపాలని, పొదలకూరు-సంఘం రోడ్డులో నిత్యం రెండు బస్సులు నడపాలని కోరినట్టు తెలిపారు. సోమవారం నుంచి రెండు బస్సులు నడుపుతామన్నారు. అదేవిధంగా ప్రతిరోజూ సాయంత్రం 4 గంటలకు పెనుబర్తి-రాపూరు మార్గంలో గోనుపల్లి నుంచి రాపూరుకు బస్సు నడుపుతామని వివరించారు.

మత్స్యకార కాపుల పట్టాభిషేకం



తూపిలిపాళెం గ్రామ మత్స్యకార కాపులు

వాకాడు : మండలంలోని తూపిలిపాళెంలో గురువారం మత్స్యకార కాపులను ఎన్నుకుని పట్టాభిషేకం చేశారు. మత్స్యకార గ్రామాల్లో ప్రతి ఐదేళ్లకొకసారి కాపులను ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పెద్ద కాపుగా ఆర్కోటి మహీంద్ర, రెండో కాపుగా పామంజి గోవిందయ్య, మూడో కాపుగా వి.సుబ్రమణ్యం, నాలుగో కాపుగా గిరిని గ్రామస్తులు ఎన్నుకుని పట్టాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. వాకాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కొడవలూరు దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ రౌతు రామకృష్ణ, వైస్ ఎంపీపీ వెంకటరమణయ్య పాల్గొన్నారు.

కండలేరులో 13.102 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారానికి 13.102 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. జలాశయానికి వరద కాలువ నుంచి 100 క్యూసెక్కుల నీరు చేరుతోందన్నారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామన్నారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ధ్యేయం

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి
- వెంకటగిరిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం
- ప్రజల సమస్యలు పరిష్కంచాలని అధికారులకు ఆదేశం



లబ్ధిదారులకు సంక్షేమ బుక్ లెట్‌ను అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి(సైదాపురం): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం వెంకటగిరి పట్టణంలోని 10వ వార్డులోని మల్లమ్మ ఆలయం సచివాలయం పరిధిలోని మనులాల పేటలోని వల్లివేడు క్రాస్ రోడ్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి వారు పొందిన పథకాలు, లబ్ధిని వివరించారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పరిపాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. నాలుగున్నరేళ్లలో రూ.కోట్లతో గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించినట్టు చెప్పారు. సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌లు, ఆర్బీకేలతో గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్టు వివరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్న సీఎం వైఎస్. జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి దీవించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ 175 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, విప్ లక్ష్మి, కౌన్సిలర్లు వహీదా, గోపాలకృష్ణ, శ్రీనివాసులు, శంకరయ్య, శివ, కళ్యాణి, ప్రభావతి, నేతలు హనుమంతరావు, చిట్టేటి హరికృష్ణ, ఎల్.కోటేశ్వరరావు, మురళి, తోటగణేష్ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి



కల్వర్టును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు

చిట్టమూరు : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. ఆయన గురువారం గునపాటిపాళెం గ్రామంలో రూ.21.80 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.20 లక్షలతో నిర్మించిన కల్వర్టును ప్రారంభించారు. అనంతరం వరదలకు దెబ్బతిన్న వరి పంటను పరిశీలించారు. రైతులకు 80 శాతం రాయితీతో వరి విత్తనాలు అందజేస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఆయన గునపాటిపాళెంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, రఘునాథరెడ్డి, చెన్నూరు శ్రీహరిరెడ్డి, బలరామిరెడ్డి, జంగాలపల్లి సుబ్బయ్య, జెడ్పీటీసీ చిప్పల వెంకటయ్య, సర్పంచ్ పోలయ్య, ఎంపీటీసీ పక్కిరయ్య పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో పెనుమార్పులు



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ

చిట్టమూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థతో గ్రామాల్లో పెనుమార్పులు చోటు చేసుకున్నాయని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన గురువారం యాకసిరిలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజలు పనుల కోసం మండల కేంద్రాలకు పరుగులు తీయాల్సి వచ్చేదన్నారు. నేడు గ్రామాల్లో ఉన్న సచివాలయాల్లోనే అన్ని సేవలూ అందుతున్నాయని చెప్పారు. వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను చేరవేస్తున్నట్టు తెలిపారు. అనంతరం వరదలకు వరి పంటలు దెబ్బతిన్న రైతులకు 80 శాతం రాయితీతో వరి విత్తనాలు పంపిణీ చేశారు.

అన్ని వర్గాలకు మేలు చేసేలా పాలన

సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకూ చేకూరేలా పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన గురువారం యాకసిరి గ్రామ సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించే బోర్డును, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గెంజి సుబ్రమణ్యప్రసాద్, ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మి, జెడ్పీటీసీ వెంకటయ్య, కె.కస్తూర్ రెడ్డి, వంకా రమణయ్య, సుకుమార్ రెడ్డి, మధురెడ్డి, రాజారెడ్డి, బాబురెడ్డి, రోశిరెడ్డి, మెట్టు శ్రీహరిరెడ్డి, ఆనంద్‌కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుదీర్ రెడ్డి, పంచాయతీ సర్పంచ్ చెంగమ్మ, ఎంపీడీవో షాలెట్ పాల్గొన్నారు.

వ్యవసాయానికి ప్రభుత్వ పోత్సాహం

బాలాయపల్లి (డక్కిలి): వ్యవసాయ రంగానికి ప్రభుత్వం విశేషంగా ప్రోత్సాహాన్ని అందిస్తోందని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎం గోపీకృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులకు గురువారం 80 శాతం సబ్సిడీతో వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. అన్ని గ్రామాల్లో నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏవో శిరీష పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

వెంకటగిరి(సైదాపురం): వెంకటగిరి ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డిపో మేనేజర్ శివాజీ తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై ఉదయం 11 నుంచి 12 వరకు 9959225647కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

దివ్యాంగులు మనోధైర్యంతో ఉండాలి

రాపూరు: దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలని ఎంఈవో శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్థానిక భవిత కేంద్రంలో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సహిత విద్యా ఉపాధ్యాయులు ధాందినిబేగం, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

ఎస్‌ఐలు బాధ్యతల స్వీకరణ



కె.పవన్‌కుమార్

వాకాడు : వాకాడు ఎస్‌ఐగా కె.పవన్‌కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో గూడూరు వన్ టౌన్ ఎస్‌ఐగా పనిచేస్తూ బదిలీపై వాకాడుకు వచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానన్నారు.

నాయుడుపేట రెండో ఎస్‌ఐ..



రఘునాథ్

నాయుడుపేటటౌన్: నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌కు రెండో ఎస్‌ఐగా ఎం.రఘునాథ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన వాకాడు ఎస్‌ఐగా పనిచేస్తూ ఇక్కడికి వచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

శ్రీహరికోట ఎస్‌ఐ..



మలిచి వేణుగోపాల్

సూళ్లూరుపేట: శ్రీహరికోట ఎస్‌ఐగా మలిచి వేణుగోపాల్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన నాయుడుపేట నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఎవరైనా ధైర్యంగా తన వద్దకు వచ్చి ఫిర్యాదులు అందజేయవచ్చని చెప్పారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి



చిల్లకూరు: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్ కామాక్షి



రాపూరు వలంటీర్లకు కిట్లు అందజేస్తున్న దయాకర్‌రెడ్డి, పెంచలరెడ్డి, నారాయణరెడ్డి

చిల్లకూరు : సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పల్లెల్లో అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ఏరూరు పంచాయతీ సర్పంచ్ ఆదేపూడి కామాక్షి తెలిపారు. ఏరూరు సచివాలయం పరిధిలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈవోపీఆర్‌డీ మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్ పాలనలో రాష్ట్రంలో పేదల ఇళ్లలో సంక్షేమ కాంతులు వెల్లివిరుస్తున్నాయని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. తెగచర్ల గ్రామంలో గురువారం ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మధురెడ్డి, పెంచలస్వామి, ఎంపీటీసీలు బుజ్జిరెడ్డి, కలపాటి మధురెడ్డి, నరసింహారెడ్డి, రమణారెడ్డి, ఎంపీడీవో అప్పాజీ పాల్గొన్నారు.

పంచాయతీలో 35 పనులు గుర్తించండి

చిల్లకూరు : ఉపాధి హామీ పథకం కింద ప్రతి పంచాయతీలోనూ 35 పనులను గుర్తించి క్లార్ట్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఎంపీడీవో వెంకటసూర్యసాయి తెలిపారు. ఆయన గురువారం అన్ని పంచాయతీలకు చెందిన క్షేత్ర సహాయకులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కింద కొన్ని పనులు ప్రజలకు ఉపయోగం లేకుండా ఉన్నట్టు తెలిపారు. పంచాయతీ సభ్యులు, స్థానికుల నుంచి అనుమతి తీసుకుని గ్రామస్తులకు ఉపయోగపడే పనులు గుర్తించాలని సూచించారు. ఉపాధి ఏపీవో గిరిబాబు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

క్షేత్ర సహాయకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు కోరారు. వారు గురువారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు.

హుండీ కానుకల లెక్కింపు

చిల్లకూరు : మండలంలోని తీర ప్రాంతంలో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను గురువారం లెక్కించినట్టు ఆలయ చైర్ పర్సన్ సిద్ధారెడ్డి ఇంద్రసేనమ్మ దేవాదాయశాఖ అధికారులు, పాలక మండలి సభ్యులు తెలిపారు. 85 రోజులుకు గాను రూ.9,01,724లు ఆదాయం వచ్చిందన్నారు. ఆలయంలో ప్రతి మంగళవారమూ పల్లకీ సేవతో పాటుగా పౌర్ణమి సందర్భంగా చండీ యాగం నిర్వహిస్తున్నామని తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసబాబు, ఆలయ ఈవో నవీన్‌కుమార్, పాలక మండలి సభ్యులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, ఎల్లసిరి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాల సమస్య పరిష్కారం

పెళ్లకూరు: మండలంలోని అనకవోలు గ్రామానికి చెందిన అనసూయమ్మ పొదుపు గ్రూపునకు రుణం మంజూరు సమస్యను పరిష్కరించినట్టు వైఎస్సార్ క్రాంతిపథం ఏపీఎం మునిరాజయ్య తెలిపారు. గ్రూపు సభ్యులు గతంలో తీసుకున్న రుణం తిరిగి చెల్లించారు. మరోమారు రుణం పొందేందుకు స్థానిక ఏపీజీబీ మేనేజర్‌ను కలిశారు. రుణం మంజూరు చేయడానికి బ్యాంక్ మేనేజర్ అనుమతించినప్పటికి సీసీ సంతకం చేయకుండా జాప్యం చేశాడు. ఈ విషయమై మహిళలు ఏపీఎంకు ఫిర్యాదు చేశారు. దీంతో ఏపీఎం మునిరాజయ్య జోక్యం చేసుకుని పొదుపు సంఘాల మహిళలకు రుణం మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

సూళ్లూరుపేట రూరల్ : మండలంలోని కోటపోలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండల క్లస్టర్ లెవెల్ కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఇందులో 250 మంది విద్యార్థులు పాల్గొన్నట్టు హెచ్‌ఎం చంద్రజిత్ తెలిపారు. ఎనిమిదో తరగతి బాలుర విభాగంలో కోటపోలూరు పాఠశాల విద్యార్థులు ప్రథమ, సూళ్లూరుపేట బాలుర ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానాల్లో నిలిచినట్టు పేర్కొన్నారు. బాలికల విభాగంలో విన్నర్స్‌గా రాగన్నపట్టెడ పాఠశాల జట్టు, రన్నర్స్‌గా మన్నారుపోలూరు విద్యార్థులు నిలిచారని తెలిపారు. 7వ తరగతి బాలికల విభాగంలో విన్నర్స్‌గా కోటపోలూరు పాఠశాల, రన్నర్స్‌గా రాగన్నపట్టెడ పాఠశాలలు నిలిచాయి. 6వ తరగతి బాలికల విభాగంలో విన్నర్స్‌గా సూళ్లూరుపేట హైస్కూల్, రన్నర్స్‌గా రాగన్నపట్టెడ పాఠశాలలు దక్కించుకున్నాయి. వారికి సర్పంచ్ అరుణకుమారి బహుమతులు అందజేశారు. మ్యాజిక్ బస్సు మేనేజర్, క్లస్టర్ మేనేజర్ పి.ఆనంద్, పీఈటీలు సన్నాయి భాస్కర్, ప్రశాంతి, కోఆర్డినేటర్ సుమంత్ కోచ్‌లుగా వ్యవహరించారు.

సీతారామమందిర నిర్మాణ పనుల పరిశీలన



చిల్లకూరులో సీతారామమందిర నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: చిల్లకూరులో చేపట్టిన సీతారామ మందిర నిర్మాణ పనులను గురువారం డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ పాలనలో పేద పిల్లలు నాణ్యమైన చదువులకు నోచుకోక వ్యవసాయ కూలీలుగా, కర్మాగారాల్లో కార్మికులుగా పనులకు కుదిరారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను నాడు నేడు కింద అభివృద్ధి చేయడంతోపాటు ఇంగ్లిషు మీడియం అమలు చేశారని పేర్కొన్నారు. ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. సర్పంచ్ పగడాల హరిబాబురెడ్డి, శ్రీరాములురెడ్డి, వేణురెడ్డి, మధురెడ్డి, సుందరరాజయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల స్వాధీనం



అంగన్‌వాడీ కేంద్రానికి తాళం వేస్తున్న సిబ్బంది

ఓజిలి: స్థానిక ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం పంచాయతీ కార్యదర్శి సిరాజ్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెలో ఉండడంతో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆదేశాలు మేరకు సచివాలయ సిబ్బంది శుక్రవారం నుంచి అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించనున్నారు. ఈ క్రమంలో సామగ్రి, గుడ్లు తదితర వస్తువులను సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఉదయం 9 నుంచి 12 గంటలు వరకు విద్యార్థులకు విద్యాబోధన, పోషకాహారం అందిస్తామని తెలిపారు. సిబ్బంది వెంకటేష్, సాయిచందన, రాజా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమావేశం

నాయుడుపేట టౌన్ : కేఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం ఉదయం సూళ్లూరుపేట నియోజవర్గ వైఎస్సార్ సీపీ నాయకులతో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు కోరారు.

నేడు మండల సమావేశం

ఓజిలి: ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రజనీకాంత్ తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలన్నారు.

నేడు ప్రజా వేదిక

బాలాయపల్లి(డక్కిలి): మండలంలో ఉపాధి పనులపై చేపట్టిన తనిఖీలో తేలిన వివరాలపై ప్రజా వేదికను శుక్రవారం నిర్వహిస్తున్నట్టు ఏపీవో మృత్యుంజయరావు తెలిపారు.

వరద బాధితులకు జగనన్న భరోసా



బాధితులకు నగదు అందజేస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి



నగదు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



చిల్లకూరు: నగదు ఇస్తున్న ఎంపీడీవో, సర్పంచ్

వాకాడు : మండలంలోని గంగన్నపాళెం గ్రామంలోని వరద బాధితులకు గురువారం జగనన్న భరోసా నగదును ఉప సర్పంచి మారంరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి అందజేశారు. వాకాడు సొసైటీ అధ్యక్షుడు కొడవలూరు దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ వరద బాధితులను సీఎం వైఎస్ జగనన్న స్వయంగా వచ్చి పరామర్శించి నష్ట పరిహారాన్ని అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణ, వైస్ ఎంపీపీ వెంకటరమణయ్య పాల్గొన్నారు.

ఐదు గ్రామాల్లో 501 మందికి పరిహారం పంపిణీ

చిల్లకూరు : లింగవరం, తిమ్మనపట్నం గ్రామ పంచాయతీలోని పల్లెవానిదిబ్బ, గోనుగుంట, తాళ్లబైట, నర్రావారిపాళెం, తమ్మినపట్నం గ్రామాల్లో 501 మంది వరద బాధితులకు రూ.12,20,500 పరిహారం అందజేసినట్టు ఎంపీడీవో వెంకటసూర్యసాయి తెలిపారు. సర్పంచ్ నాశిన సుబ్రమణ్యం, వీఆర్వో బాలాజీ, పంచాయతీ కార్యదర్శి మాధవి పాల్గొన్నారు.

చిట్టమూరులో..

చిట్టమూరు : మండలంలోని ఆరూరు గ్రామ సచివాలయం పరిధిలోని నార్తువరత్తూరు, తాడిమేడు, ఆరూరు గ్రామాల్లో ఉన్న 96 కుటుంబాల వరద బాధితులకు గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. దేవారెడ్డి సుధాకర్ రెడ్డి, పెళ్లూరు సురేంద్రరెడ్డి, అగ్గిబోతు మునికృష్ణ, వీఆర్వో శ్రీనివాసులు పాల్గొన్నారు.

వెంకటగిరి(సైదాపురం) : వెంకటగిరి రూరల్ పరిధిలోని మొగల్లగుంట ఎస్టీకాలనీ, బోరెడ్డిగుంట, పంజాం గ్రామాల్లోని 170 కుటుంబాల వరద బాధితులకు గురువారం రూ.2500 నగదు, సరుకులను వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కల్తీరెడ్డి శ్రీనివాసులురెడ్డి అందజేశారు. శ్రీశబరి, మల్లికార్జున, ఏరి పెంచలయ్య, వెంకటకృష్ణయ్య, వెంకటస్వామి రెడ్డి, సుధాకర్‌రెడ్డి, గురుప్రసాద్, నాగరాజ, సిద్ధూ పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నారాయణరెడ్డి తెలిపారు. పెనుబర్తిలో గురువారం 91 వరద బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులు, రూ.2500 నగదు అందజేశారు. వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, నాయకులు శ్రీహరిరెడ్డి, పెంచలస్వా మి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దక్కిలిలో..

దక్కిలి: వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపీపీ గోను రాజశేఖర్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, వైస్ ఎంపీపీ గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వారు గురువారం తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీవో ప్రసన్నకుమారితో కలిసి శ్రీపురం, వెలికల్లు, సంగనపల్లి, మాటుమడుగు, లింగసముద్రం, వెంబులూరు, నాయుడుపాళెం గ్రామాల్లో 2,650 కుటుంబాలకు పరిహారం అందజేశారు. మాధవయ్యపాళెం సొసైటీ అధ్యక్షుడు వేణునాయుడు, వెలికల్లు, వెంబులూరు సర్పంచ్‌లు చాముండేశ్వరి, వెంకటరమణ పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న శ్రీనివాసులురెడ్డి



రాపూరు: సరుకులు ఇస్తున్న నాయకులు



దక్కిలి: నగదు ఇస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్

పలువురికి పరామర్శ



వినోద్‌కుమార్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్



యల్లా సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

చిల్లకూరు : కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందిన నెలబల్లిరెట్టపల్లికి చెందిన యల్లా సుబ్బారెడ్డి (81) కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు పరామర్శించారు. ఆయన 2013 నుంచి బూదనం సొసైటీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆయన కుటుంబ సభ్యులను కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, పనబాక క్రిష్ణయ్య, జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, మైలాం శ్రీనివాసులురెడ్డి పరామర్శించారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: మండలంలోని శిరసనంబేడు రాజుపాళెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి(47) కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. ఆయన ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే రాజుపాళెంలోని ఆయన నివాసానికి చేరుకుని శ్రీనివాసులురెడ్డికి నివాళులర్పించారు. ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం పాల్గొన్నారు.

కోటలో..

కోట: వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డిని గురువారం ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పరామర్శించారు. ఆయన గాయపడిన విషయం తెలిసిందే. ఎమ్మెల్సీ వెంట చిట్టమూరు మండల కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, కస్తూరిరెడ్డి, రాజీవ్ రాంరెడ్డి, రఘునాథడ్డి ఉన్నారు.

భూమి పూజ

తొట్టంబేడు (శ్రీకాళహస్తి) : మండలంలోని తొండమాన్‌పురంలో వెలసిన భోగేశ్వరాలయం ఆవరణలో గురువారం భోగీశ్వరి ఆలయ నిర్మాణానికి శ్రీకాళహస్తీశ్వరాలయం పాలక మండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు భూమిపూజ చేశారు. శేఖర్‌రెడ్డి, దామోదర రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.